# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 8 | జూలై | 2025 | పేజీలు: 5




## పీరీలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి):** మొహరం పండుగ సందర్భం గా తెలంగాణలోనే పేరుగాంచి న జిల్లాలోని రుయ్యాడి హస్సే న్ హుస్సేన్ ఆలయం ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భం గా పీరీలను దర్శించుకున్నారు.



## యూరియా సరఫరా చేయాలని రైతుల నిరసన

**జైనూర్, జులై 7 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలోని యూరియా సరఫరా చేయాలని రైతులకు సరిపోవటం లేదని పలు గ్రామాల రైతులు సోమవారం మండల కేంద్రంలోని గోదాం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా సరఫరా సక్రమంగా జరగటం లేదని రైతులకు సరిపడే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో యూరియా అందడం లేదని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటేష్ దోత్రే



5



5

# సమస్యలు వెంటనే పరి ష్కరించాలి

## ప్రజావాణికి 91 దరఖాస్తులు: కలెక్టర్ రాజర్షి షా

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి



5

## బుద్ధునితో నా ప్రయాణం నాటికకు వర్ష వాస్



**వాంకిడి,జులై 07 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో ఈ నెల 10 న నిర్వహించే బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటిక కు హాజరు కావాలని వాంకిడి తహసీల్దార్, కవిత, సి ఐ సత్యనారాయణ, ఎస్ఐ ప్రశాంత్ లను ఆహ్వానించడం జరిగింది. బుద్ధిని శాంతి మార్గాన్ని ఈ ప్రపంచానికి కళ్లకు కట్టినట్టుగా చూపించడానికి బుద్ధుని తో నా ప్రయాణం అనే తెలుగు నాటికను ముండే ప్రసాద్ ఫంక్షన్ హాల్ లో ఉచితంగా ప్రదర్శించ పడుతుందని భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ యువజన, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హైదరాబాద్ నుండి మాజీ డిజిపి ఆంజనేయ రెడ్డి, లతారాజ ఫౌండేషన్, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మెన్ కే.కే.రాజా, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు, తోపాటు మరికొంత మంది హాజరవు తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్ష వాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే, సంఘం నాయకులు రోషన్ ఉప్రే, ప్రతాప్, మనోజ్, జయరాం,దుర్గం దీపక్, స్వాగత్, మారుతి, ఇంద్రజిత్, సుదర్శన్ పాల్గొన్నారు.

## పీరీలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### స్థానికులతో స్టెప్పులేసిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి):** తాంసి మండలంలో 600 సం వత్సరాల చరిత్ర గల కప్పర్ల పీరీలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మె ల్యే కి ఘన స్వాగతం పలికా రు. గ్రామమంతా పండుగ వా తావరణంలో ఒకేచోట చేరి మొహారం పండుగను ఘనంగా నిర్వహించారు. పీరీల దర్శనా నికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ స్తులు ఘనంగా సన్మానించా రు. స్థానికులతో కలిసి పీర్ల ఊ రేగింపులో ఎమ్మెల్యే అనిల్ జా ధవ్ స్టెప్పు లేశారు. ఇచ్చొడ మండలంలోని జల్ద గ్రామంలో గల పీరీ లను, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించి న సవారీ షెడ్డును ప్రారంభించా రు. గ్రామానికి విచ్చేసిన ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రామ స్తులు ఘన స్వాగతం పలికి స న్మానించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.



### వికలాంగుల ఆర్థిక పునరావాసం కోసం

# 100% సబ్సిడీతో రూ. 7.50 లక్షల మంజూరు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉత్త ర్వుల కాపీలు పంపిణీ



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి)** మహిళలు, పిల్లలు, వికలాంగు లు, సీనియర్ సిటిజన్ల శాఖ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాన్-బ్యాంక్ లింక్డ్ స్కీమ్ కింద వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద జిల్లా స్థాయి కమిటీ ప్రతిపాద నలను పరిశీలించి, అర్హులైన (15) మందికి ఎంపిక చేసి, మొత్తం రూ. 7,50,000/- (ఏడు లక్షల యాభై వేల రూ పాయలు మాత్రమే) 100% సబ్సిడీగా మంజూరు చేయబ డింది. ప్రతి లబ్ధిదారుడికి ఒక్క యూనిట్ చొప్పున సబ్సిడీ కింద మంజూరైంది. ఈ సంద ర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ శ్రీమతి ఖుష్బూ గుప్తా తో కలిసి లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్లు ఓ మిల్కా పలువురు అధికారు లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా వికలాంగు లు స్వయం ఉపాధి అవకాశా లను పొందే విధంగా ముంద డుగు వేస్తారని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశమని, సూచించారు.

## సోనాల మాజీ సర్పంచ్ టుంబాన్ని పరామర్శించిన ఎం.పీ గోడం నాగేష్



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 7, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు జి. నగేష్ ను సొనాల మా జీ సర్పంచ్ కీ. శే. కసిరే చిన్న య్య, నేరమా ఇటీవల మృతి చెందారు.ఈ రోజు వారి కుటుం బాన్న పరామర్శిం చారు. వారి తో బిజెపి మండల అధ్యక్షులు బోరే రవీందర్, మాజీ రైల్వే డై రెక్టర్ జి.వి రమణ, మాజీ జడ్పి టిసి కొత్త శంకర్, సుభాష్ సూ ర్య, నానం రమణ, రొహిదాస్, విష్ణు డిగోలే, సూది లో మం డల పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 7 ,( ప్రజాజ్యోతి ):** సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం లోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జులై 07 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, వివిధ మండలాల సమాఖ్య సభ్యులు, సెర్ప్ ఎ. పి. ఎం.లు, డి. పి. ఎం. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు ఇందిర మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు మహిళా సంఘాల సభ్యుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 8వ తేదీన ప్రతి మండలంలో మండల సమాఖ్య సభ్యులతో, 9వ తేదీన గ్రామ సమాఖ్య సభ్యులతో సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద భీమా, రుణ భీమా వర్తింప చేయడం జరుగుతుందని రుణం పూర్తిగా మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు, విజయ్ కుమార్ మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు పెట్రోల్ పంపులు నిర్వహణ, చేపల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడం ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో మహిళా శక్తి భవనాల నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా 20 లక్షల రూపాయల కమిషన్ వచ్చిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 446 అమ్మ ఆదర్శ పాఠశాలలలో 7 కోట్ల 82 లక్షల రూపాయల పనులు చేయడం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి చేయూత అందించడం జరిగిందని తెలిపారు ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులు అందించడంలో మహిళా సంఘాల కృషి అభినందనీయమని తెలిపారు జిల్లాలో సంఘాలలో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలని ప్రభుత్వం మహిళల కొరకు చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు తెలియజేయాలని జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయ వంతం చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల కార్యదర్శి వనిత కోశాధికారి కుసుమ శ్రీదేవి వివిధ మండల సమాఖ్య సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ అమ్మిన

# ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు

- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి
- చీటింగ్ ఘటనలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- నకిలీ పత్రాలు సృష్టించి మోసం




**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి):** నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ అమ్మి మోసం చేసిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయం స బార్డినేట్‌గా పనిచేస్తున్న ఆదిలాబాద్ లోని విద్యానగర్ కు చెందిన కొండూరి గంగాధర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న, రిక్షా కాలనీ, ఆదిలా బాద్‌కు చెందిన దేవల్ల గోవర్ధ న్ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి నట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో రెవెన్యూ అధికారులు కేటాయిం చినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి ప్లాటును విక్రయించి మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు దారురాలు ఠాకూర్ రూపరాణి ఇచ్చిన ఫి ర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒ కటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా రు. ఈ ఘటనలోఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్‌కు చెందిన ఠాకూర్ రూపరాణి (44) భర్త ఠాకూర్ రవీందర్ సింగ్ పంచాయతీరాజ్ ఎగ్జి క్యూటివ్ ఇంజినీరింగ్ జిల్లా ప రిషత్, ఆదిలాబాద్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసే వారు. ఈ క్రమంలో ఆయనకు కొండూరి గంగాధర్ అనే నాల్గవ తరగతి ఉద్యోగి పరిచయ మయ్యాడు. గంగాధర్, సర్వే నంబర్ 346, ప్లాట్ నంబర్ 179, అటెండర్స్ కాలనీ, ఆదిలాబాద్ లో ఎం ప్లాయిమెంట్ ఆఫీసులో సీని యర్ అసిస్టెంట్ దేవల్ల గోవర్ధ న్ పేరు మీద ఒక ప్లాటు అమ్మ కానికి ఉందని రవీందర్ సింగ్ కు తెలిపాడు. నిజానికి ఈ ప్లా టు 1996 సంవత్సరంలో ప్రభు త్వం తహసిల్దార్ ద్వారా అమీ రుద్దీన్ అనే వ్యక్తికి కేటాయించి నట్లుగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ఈ ప్లాటను 2006లో రూపరాణి, ఆమె భర్త ఆ ప్లాటును చూసి నచ్చ డంతో, కె. గంగాధర్, డి. గోవర్ధ న్ సమక్షంలో రూ. 65,000/- చెల్లించారు. 2006 నవంబర్ 10న కె. గంగాధర్ మధ్యవర్తి త్వం వహించి దేవల్ల గోవర్ధన్ తో అమ్మకపు ఒప్పందం చే యించాడు. తరువాత రిజిస్ట్రే షన్ డాక్యుమెంట్ నంబర్ 443 3/06 ప్రకారం రూపరాణి పేరు మీద ప్లాటు రిజిస్టర్ అయింది. భర్తకు బదిలీ కావడంతో వారు నిర్మల్‌కు మారారు. ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడల్లా తమ ప్లా టును చూసుకునేవారు. అయితే, ఇటీవల ఆ ప్లాటు వాస్తవానికి అమీర్ ఖాన్ కుమారుడు అహ్మద్ ఖాన్‌కు చెందినదని గుర్తించారు. నకిలీ పట్టా పత్రాలను అసలు పత్రాలుగా చూపించి తమను మోసం చేశా రని బాధితురాలు ఫిర్యాదులో పే ర్కొంది. రూపరాణి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ పోలీసులు క్రైమ్ నంబర్ 409/2025 కింద భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్లు 467, 468, 420 కింద కేసు నమోదు చేసి దర్యా ప్తు ప్రారంభించారు. ఈ ఘటన కు సంబంధించిన మరింత సమాచారం దర్యాప్తు పూర్త యిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఇది వరకే ఆదిలాబాద్ ఒకటో పట్ట ణ పోలీస్ స్టేషన్ లో కొండూరి గంగాధర్ పై కేసు నమోదువై అరెస్ట్ అయి జైలుకు రిమాండ్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ప్రస్తుతం నిందితులు ఇద్దరు అరెస్టు అయి 14 రోజుల జ్యూడిషరీ రి మాండ్ కు తరలించడం జరి గిందని తెలిపారు. చట్టం దృష్టి లో ప్రతి ఒక్కరు సమానమే అ ని తప్పుచేసే ఎంతటి వారినై నా జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టుందని హెచ్చరి ంచారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీస్ యం త్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని, చీటింగ్ చేసిన ఫోర్జరీ చేసిన వారిని జిల్లా పో లీసు యంత్రాంగం విడిచి పెట్ట దని తెలిపారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి)** ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ని ర్వహించారు. ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షులు ఎమ్మార్పీఎస్ 31 ఆ విర్భావం, మంద కృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలను జిల్లా కేం ద్రంలో ఎన్టీఆర్ చౌర స్తాలో టౌన్ ఇంచార్జి మడిపల్లి మనోజ్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ వేడుకలకు ఎ మ్మార్పీఎస్ జి ల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ముఖ్య అతిథిగా పా ల్గొని జెండా ఆవి ష్కరణ జన్మ దిన వేడుకలకు కేక్ కట్ చేసి అనంతరం ఆయ న మాట్లాడుతూ మాదిగ జా తిపిత పద్మశ్రీ మందకృష్ణ మా దిగ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటు పడభ 31 ఏళ్ల పోరాటానికి మాదిగ జాతి విరో చితమైన పోరాటం చేసి ఎంద రో ఉద్యమకారులు త్యాగాలు ఎందరో జీవితాలు ప్రాణంగా పెట్టి పోరాటం చేస్తే, ఈ ఉద్య మానికి సంఘీభావంగా మద్ద తిచ్చిన సమస్త సమా జానికి అన్ని వర్గాలకు, రాజకీయ పా ర్టీలకు కృతజ్ఞతలు,, మాదిగల హక్కుల కోసం పోరాడుతూనే సమాజంలో అన్ని వర్గాలకు పలు సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ వృద్ధులు వితంతు వులు వికలాంగుల ఆసరా పెన్షన్లకై 6 కిలోల బియ్యం ఫాస్ట్రాక్ కోర్టులు, మానవీయ కోణంతో సమాజం పట్ల సామా జిక బాధ్యతతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్ల రిజర్వేషన్ల కోసం, అన్ని వర్గాల సంక్షేమానికై ఎమ్మార్పీఎస్ ప్రభుత్వాలపై పోరాటాన్ని కొనసాగించి సాధించి పెట్టింది, కావున భవిష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలము నుండి నేటి వరకు ఉమ్మడిగా పెండింగ్ లో ఉన్నటువంటి సమస్యలపై భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో బలమైన పోరాటాన్ని చేస్తూనే రాజకీయ చైతన్యంతో జాతి అభివృద్ధిని, విద్య వైపు చాటబోతామని ఈ సందర్భంగా కోరుతున్నాం.. ఈరోజు జిల్లావ్యాప్తంగా ఘనంగా ఎమ్మార్పీఎస్ వేడుకలను జండా ఆవిష్కరణ నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ వినయ్ సాగర్ మాదిగ, ఇండ్ల ఎల్లన్న మాదిగ, గుర్రాల ఆశన్న మాదిగ ఆరేపల్లి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ దుమల స్వామి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాందేవ్ పెద్దింటి సూర్యప్రసాద్,తోట విజయ్ మాదిగ దుబ్బాక సంజీవ్ మాదిగ, కళాకారులు మారంపల్లి స్వరాజ్, నరసమ్మ, మేకల జితేందర్ మాదిగ, కొమ్ము కిరణ్, పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్*

*సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనది*



**కాగజ్ నగర్ రూరల్: జూలై 7 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం లోని భట్టుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కాగజ్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి అయిల్ల.శంకర్ మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథి మంద కృష్ణ మాదిగ, తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టిందని. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందని, రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్, మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమని అలాగే సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని, మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## అండర్ 15 గర్ల్స్ ఫుట్‌బాల్ పోటీల నిర్వహిణ



**రామకృష్ణాపూర్, జులై 07 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఈనెల 9 నుండి12 వరకు అండర్ 15 జూనియర్ గర్ల్స్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలు ఉమ్మడి జిల్లాలనుండి 12 జట్లు పాల్గొంటాయని వీటిని లీడ్ కం నాకౌట్ విధానాల్లో పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ పోటీల అనంతరం గెలు పొందిన 22 మంది క్రీడాకారులకు జాతీయ స్థాయిలో జరిగే జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఫుట్బాల్ పోటీల ముగింపు అనంతరం విజేతలకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వోడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో ధర్మారావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజమౌళి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి విలేజ్ జనరల్ సెక్రెటరీ కాటిక వరం ఉడతల రాజయ్య కసాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జులై 07 ( ప్రజా జ్యోతి )** కొమరం భీమ్ జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో యు.ఆర్.ఎస్.లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2 ఎ. ఎన్. ఎం 3 అకౌంటెంట్ పోస్టులకు మహిళ అభ్యర్థులు, యు. ఆర్. ఎస్. లో 1 అసిస్టెంట్ కుక్, 1 నైట్ వాచ్మెన్ 1 డే వాచ్మెన్ పోస్టులకు మహిళ/పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై ఉండాలని 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ ఆధారంగా స్థానికత నిర్ధారిస్తామని, 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. అసిస్టెంట్ కుక్ కు 10వ తరగతి ఉత్తీర్ణత ఎంపిక సమయంలో ప్రదర్శన నిర్వహించబడుతుంది. నైట్ వాచ్మెన్, డే వాచ్మెన్ పోస్టులకు 10వ తరగతి ప్రాధాన్యంగా ఒక ప్రఖ్యాత భద్రత సంస్థ ద్వారా శిక్షణ పొంది ఉండాలని, భవిష్యత్తులో బాధ్యతలు చేపట్టే వారికి 5 6 ఎత్తుతో కూడిన శరీర సౌష్టవం ఉండాలని తెలిపారు అకౌంటెంట్ టెస్ట్ కు కామర్స్ డిగ్రీతో పాటు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ బి.కాం. కంప్యూటర్ సైన్స్ అర్హత, ఎ.ఎన్.ఎం. పోస్ట్ కు ఇంటర్మీడియట్ తో పాటు ఎ. ఎన్. ఎం. ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని వృత్తి విద్యా కోర్సులో జి.ఎన్.ఎం. ట్రైనింగ్ సర్టిఫికెట్, బి.ఎస్ సి. నర్సింగ్ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 07 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాకు 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీగా క్రింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. గ్రామాలలో రహదారులకు ఇరువైపులా ప్రభుత్వ భూములలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలో, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లా అధికారులు ఉద్యోగులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలో

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 07 (ప్రజాజ్యోతి)** కొమురం భీం జిల్లాలోని గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మిషన్ భగీరథ ఈ ఈ లతో పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మురుగు కాలువలను ప్రతిరోజు శుభ్రం చేయాలని, అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చి నీటి నిల్వలను నివారించాలని, నీటి వనరులు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, దోమల వృద్ధని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బయోటిక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి నిల్వ టైర్లు, ఇతర సామానులలో నిలువ ఉన్న నీటిని తొలగించే విధంగా ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచినీటి ట్యాంకులను సకాలంలో శుభ్రపరచాలని, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో సందర్శించి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆశ ఆరోగ్య కార్యకర్తల వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు . కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచా యతీ అధికారి ఉమర్ హుస్సేన్, మిషన్ భగీరథ ఈ. ఈ. సిద్ధిఖి ఆసిఫాబాద్ కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ హైస్కూల్‌లో వనమహోత్సవం



**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం వనమాహిత్సవం సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే మొక్కలు నాటి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలన్నారు. ప్రతి విద్యార్థి ఇంటిలో ఒక మొక్కను అమ్మతో కలసి నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్,తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్,బాదోల్ల రవికుమార్,రాపర్తి కిషన్ ప్రసాద్, విజయ్ కుమార్, జోగ్దండ్ లక్ష్మణ్ రావు, దొమ్మాట శోభారాణి,పడాల దీప్తి, చందన,సయ్యద్ ఫరాజ్,మహ్మద్ షఫీ,పుప్పాల స్వప్న,గంగాధర్,సృజన, ఝాన్సీరాణి, ప్రకాష్,రమేష్ లు పాల్గొన్నారు

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### పిడిఎస్‌యు

**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి)** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రి యంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం అశోక్ డిమాండ్ చే శారు. అదిలాబాద్ జిల్లా కలెక్ట రేట్ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి రాష్ట్ర కమి టీ పిలుపులో భాగంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి కొమర అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి 19, 20 నెలల గడుస్తున్నా ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్న పరిస్థితి ఉన్నదని విమర్శిం చారు. ప్రైవేట్, కార్పొరేట్ వి ద్యా సంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇవ్వడంతో వాళ్లకు హద్దే లేకుండా పోయిన పరిస్థి తి నెల కొందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చల విడిగా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నప్పటికీ విద్యా శాఖ అధికా రులు, స్థానిక అధికారులు ఏ మాత్రం పర్యవేక్షణ లేని పరి స్థితి ఉన్నదని అన్నారు. విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రవేట్ విద్యా సంస్థలు విచ్చల విడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న పరిస్థి తి ఉన్నదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని, లే నిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వి ద్యార్థులను కూడ గట్టి ఉద్య మాలకు సిద్ధమవుతామని రా ష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్‌లు, పీరియం బర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోస్గి మండల కేంద్రంలో ప్రభుత్వ డి గ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం చేయాలని కోరారు. కోస్గి మండల కేంద్రంలో బా య్స్ , అండ్ గర్ల్స్ ఎస్ ఎం హె చ్ హాస్టల్స్ లను మంజూరు చే సి సొంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యా హ్న భోజనంలో నాణ్యత పా టించి, పాఠశాలల్లో మౌలిక వ సతులు కల్పించాలని అన్నా రు.ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉ న్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని, విద్యా ర్థులందరికీ ఫ్రీ బస్సు పాసులు ఇవ్వాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజ నం పథకాన్ని అమలు చేయా లని, శిథిలావస్థలో ఉన్న ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ను డిస్మెంటల్ చే సి, నూతన భవనం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు తీవ్రత రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు సిడాం సాయికుమార్, ఏరియా సహా య కార్యదర్శి సిద్దు, నాయకులు బాలాజీ, ఆనంద్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 07 ( ప్రజాజ్యోతి )** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన జెల్లా వాణిదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన పుణ్యపురెడ్డి కవిత తమ గ్రామం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ గ్రామముగా ఉన్నందున అర్హత కలిగిన తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన డి.శాంత తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామస్తులు తమ గ్రామంలో గల పోచమ్మ దేవాలయానికి వెళ్లే రహదారిని కొందరు రైతులు ఆక్రమించినందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దంద్రే శ్రీధర్ తాను కోసిని గ్రామపంచాయతీలో స్మశాన వాటిక పనులు చేపట్టి పూర్తి చేశానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం పర్స నంబాల గ్రామానికి చెందిన తాను బాయి తనకు వంశపారంపర్యంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు ఆసిఫాబాద్ పట్టణం నూర్ నగర్ కు చెందిన ఫర్హానా బేగం నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాని మండలం కోయ తలండి గ్రామానికి చెందిన పెట్టం రాజలింగు తన తండ్రి పేరిట గల భూమిని తనకు తెలియకుండా కొందరు పట్టా చేసుకున్నారని అట్టి పట్టాను రద్దు చేసి తన పేరిట భూమిని మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో అమలవుతున్న అంశాలపై అవగాహన ఉండాలి





## జిల్లా విద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జులై 7 (ప్రజాజ్యోతి):** విద్యా శాఖలో పనిచేసే ప్రతీ ఉద్యోగి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అంశాలు పై అవ గాహన కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీ నివాసరెడ్డి అన్నారు. ప్రోగ్రెషన్ ఆక్టివిటీ, ఎఫ్ఆర్ఎస్, టీచర్స్ డేటా యాక్టివేషన్, బడిబాట ఎన్రోల్మెంట్, యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల ఆన్ లైన్ నమోదు చేయాలని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, ప్రత్యేక అవసరాలు క లిగినటువంటి విద్యార్థులకు సంబంధించి భవిత కేంద్రాల్లో మౌలిక వసతుల గురించి మొ దలు అంశాల పైన జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారు లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ , సిసిఓ లతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఏనుగు శ్రీని వాసరెడ్డి పాల్గొని మాట్లాడు తూ విద్యా వ్యవస్థలో అమల వుతున్నటువంటి అన్ని అంశా లపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని, ఆన్ లైన్ నమోదు ప్రక్రియలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని సూచించా రు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న వారు సెక్టోరియల్ అధికారులు రఘు రమణ, ఉష్కం తిరుపతి, సుజాత్ ఖాన్, ఉస్మాన్ త దితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వెంటనే పరి ష్కరించాలి

## ప్రజావాణికి 91 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి)** ప్రజా వాణిలో సమర్పించన దరఖాస్తు లను పరిశీలించి ప్రజల సమస్యలు వెంటనే పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఆదేశించారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజా ఫి ర్యాదుల విభాగానికి జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని లు హాజరై అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా వాణిలో ఆయా మండలాల నుండి వ చ్చిన 91 అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇ స్తూ తక్షణమే పరి ష్కరించాల ని ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, వ్యవసాయ శాఖకు సం బంధించిన ఫర్టిలైజర్స్ షాప్స్, తదితర, హాస్టల్స్, వైద్య శాఖ కు సంబంధించి ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఫీల్డ్ విసిట్, ఫ్రై డే డ్రై డే, ఆర్ బి ఎస్ కె టీ మ్, తదితర శాఖల అధికారు లు, మండల అధికారులు, సిబ్బంది ఫీల్డ్కి వెళ్లి వివరాలు సేకరించి రిపోర్ట్ ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదే శిం చారు. ముఖ్యంగా స్కూల్, హా స్టల్స్ లలో బ్రేక్ ఫాస్ట్, మధ్యా హ్నం భోజనం, డిన్నర్ వీటి పై ప్రత్యే క దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజా జ్యోతి)** ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల కు మెరుగై న విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యా యులను ఆదేశించారు. సోమ వారం ఆదిలాబాద్ కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల, పి అచ్ సి ఆశ్రమ పాఠశాలలను పిఓ ఆకస్మికంగా సందర్శించా రు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధి కారులను వివరాలు అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్బం గా పిఓ మాట్లాడుతూ, విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకా రం పోషక విలువలు గల ఆహా రాన్ని అందించాలని సూచిం చారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వి ద్యాబోధన చేయాలనీ అన్నా రు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మ లేరియా వంటి వ్యాధులు ప్రబ లకుండా, వసతి గృహ పరిస రాలలో వర్షపు నీరు నిలువ కుండా నిత్యం పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టో ర్ రూమ్, తాగునీరు, మరుగు దొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో వి ద్యార్థులకు పాఠాలు భోదించా రు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపా ధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## ఐటిడిఏ పరిపాలన అధికారి దామోదర స్వామి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 7, (ప్రజాజ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ పరి పాలన అధికారి దామోదర స్వామి అధికారులను సూచిం చారు . సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్య ల అర్జీలను స్వీకరించారు. దా స్తురాబాద్ మండలం మల్లపూ ర్ గ్రామానికి చెందిన మాదు బాయ్ తనకి పింఛన్ మంజూరు కొరకు,సాత్నాల మండలం సలపగూడ గ్రామానికి చెందిన భీంరావ్ తనకి ట్రైకర్ లోన్ ఇపించాలని ,సిరికొండ మండ లం లచ్చింపూర్ గ్రామానికి చెం దిన సిడం మారు తనకు రైతు భరోసా మంజూరు చేయాలని కోరారు , పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖల కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చ ర్యలు తీసుకోవాలని ఎవో సం బంధిత శాఖల అధికారులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ(పీవీటిజీ)మెస్రంమనోహర్ ,,పి ఏచ్ ఓ సందీప్ కుమార్, ఏడి ఎం ఏచ్ ఓ కుడిమేత మనోహర్, మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగ భూషణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.